
## TELUGU – "Only one way to God"

"యేసు - నేనే మార్గమును, సత్యమును, జీవమును; నాద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకురాడు." John 14 : 6. ఈ కల్లోల జగతిలో అసత్య మతగురువులు దేవుని చేరుటకు ప్రజల కనేకమైన మార్గములు కల్పించుచున్నారు. ఈ కల్లోలము మధ్య మన రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు చెప్పిన మాట" నేనే మార్గము"ను, వినుటకు మంచిదియు ఉత్సాహము కలిగించును.

లోకము ఇదివరకెన్నడూ అనుభవించ నంత తొందరచేయు కాలములో మనము ఉన్నామనుమాట ఏ ఒక్కరు అత్యమని చెప్పలేరు. కాని యేసు ఈ మాటలు చెప్పిన కాలము తొందర కలుగజేయునదిగా యున్నది. అప్పుడు అధికమైన మతము పారం పర్యాచారముగా బోధింపబడినను సత్యము మాత్రము తక్కువ. "మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాదించు చున్నారు. "(మత్తయి 15 : 9) అని యేసు పరిశయ్యుల (ఒక మత విభాగము) తో చెప్పెను.

"మార్గమును ఎలాగు తెలుసుకొన గలము?" అని ప్రశ్నించువారుతోమా వలె ఈదిన కల్లోల, గందగోళ లోకములో చాలామంది కలరు. వారు ఆమాటను బిగ్గరగా చెప్పలేక పోవచ్చును. కాని ఈ ప్రశ్న చాలా తొందరచేయు హృదయము లలో జాగుచేయు చున్నది. ఒక విషయము నాకు తెలుసు. అదేప్రశ్న నా హృదయ






ములో కూడ జాగుచేయుచున్నది. "నేనే మార్గమును అని యేసు చెప్పిన వెంటనే ఆప్రశ్న నా హృదయములో ఇక ఎంతమాత్రము జాగుచేయదు. అదే నాకుచాలు.

ఆదాములో మానవాలి త్రోవతప్పిన నాటినుండి దేవుని యొద్దకు తిరిగి వచ్చుటకు అనేక తంత్రములు, ప్రణాళికలు చేసూనే యున్నారు. మానవుడు ఎప్పుడు త్రోవ తప్పలేదని కొంతమంది అసత్యం చెప్పవచ్చు. ఒక బిడ్డ పవిత్రముగానే పుట్టాడని దానిని కాపాడు కొనుటకే అన్నియు కావలసి యున్నవని వారు చెప్పుదురు. అందుచేత వారి విఫలమైన ప్రయత్నములలో సాగెదరు. సంఘములో వాటిని పొంది తగిన కాలములో, వారికి సరియైన పద్ధతిలో తర్ఫీయతునిచ్చి, సంఘసభ్యునిగా అంగీకరించి, క్రిమేనా అతనిని ప్రభువు పరలోకము చేర్చునని వారు ఆలోచించుచున్నట్లు అగపడు దురు. యౌవనస్తులను తర్ఫీయతు చేయుట, వారు తిరిగి జన్మిం చేఅవుసరత మాటలను బట్టి ఎక్కువగా మనము వినుచుందుము.

దేవుని యొద్దకు తిరిగివచ్చుటకు మానవుడు చేయుపనులన్నియు సహజమే, ఏదేనువనములో ఆదాము అతని భార్య దేవునికి విరోధముగా పాపము చేసినప్పుడు వారి దిగంబరత్వమును దాచుకొనుటకు ఎంతో ప్రయత్నించారు. తోటలోని చెట్ల మధ్యకు పరుగిడి వారిని దాచుకొనిరి. ప్రభువును వెదకుటకు బదులుగా ఆదాము పాపముచేసిన తరువాత ఎవరికి విరోధముగా పాపము చేసెనో, ఆయన దగ్గరనుండి దూరముగా పారిపోయెను. దేవుని యొద్దకు తిరిగి వచ్చుటకు, ఆయన సన్నిధిలో సరిపడువానిగా నిలుచుటకు ఆదామునకు ఒకే మార్గము కలదు. దేవుడు ఎల్లప్పుడు చేయు మొదటిమెట్టు ఈ విషయములో తీసికొనెను. ఆయప ఆదాము కొరకు చూచి, పిలచి, చెట్లమధ్య దాగుకొన్నట్లు కనుగొనెను. "దేవుడైన యెహోవా ఆదామునకును అతని భార్యకును చర్మపు చొక్కాయిలను చేయించి వారికి తొడిగించెను" (ఆది 3:21). ప్రభువు ఇచ్చట వెదకుచున్నట్లు కనుగొనుచున్నాము. వస్త్రములు ధరింపజేసినట్లు గమనించెదము. ఆయన వారిని బయటకు పిలచి వస్త్రములుఇచ్చి మరియు ధరింప జేసెను. ఇందులో నేరముచేసి నరకము సంపాదించు కొనుచున్న ఒక పాపిపట్ల దేవుని యొక్క ఏర్పాటును మనము చూడగలము.

యేసుక్రీస్తు దేవునియొక్క గొఱ్ఱెపిల్ల. ఆయనను అనుగ్రహించినది ఒకే దేవుడు. లోకములోనికి ఆయనను పంపినదీ ఒకే దేవుడు. ఆయన గొఱ్ఱెపిల్లపై మన పాపములను (వాటిలో కొన్ని మాత్రమేగాదు, మొత్తమన్నియు) మోపినదీ ఆ ఒకే దేవుడు. "నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసన ములను వహించెను. అయినను మొత్తబడిన వానిగాను, దేవుని వలన బాదింపబడిన వానిగాను శ్రమనొందిన వానిగాను మనమతనిని ఎంచితిమి. మన యత్రికమములను బట్టి అతడు గాయ పరచబడెను. మన దోషములను బట్టి అతడు గాయపరచబడెను. మనదోషములను బట్టి నలుగ గొట్టబడెను. మన సమాధానార్ధమయిన శిక్ష అతని మీద

పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది. మనమందరము గొఱ్ఱెలవలె తప్పిపోతిమి. మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మనయందరి దోషము అతనిమీద మోపెను" యెషయా 53 : 4–6.

ఆదాములో మనుష్యుడు త్రోవతప్పినట్లు చెప్పబడినమాట మనము విను చున్నాము. కాని క్రీస్తులో తిరిగివచ్చుట అను విషయము గమనించగలము. జాగ్రత్తగా మనము గమనించినచో ఈ విషయము లేఖనములో చెప్పబడింది. ఏల"యనగా మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు, అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీరవిషయములో ఒక్కసారే శ్రమపడెను." 1 పేతు 3 : 18.

నిజముగా దేవుని యొద్దకు ఒకే ఒక మార్గము కలదు. ఆ మార్గము నియమ పద్దతుల వలననూ లేక న్యాయమైన ప్రవర్తనవలనకాదు గాని పరలోకము నుండి పరిశుద్ధాత్మద్వారా పుట్టిన మహిమావంతయిన జీవితము గడపుచున్న వ్యక్తికి మాత్రమే సాధ్యపడినది. ఆయన పాపరహిత జీవితమును గడపెను. ఆయనను చెడుగా అసహ్యించుకొనిన వారు సహితము ఆయనలో ఏతప్పును కనుగొనలేక పోయిరి. ఆయనను పట్టి యిచ్చిన యూదాసహితము "నిరపరాధిరక్తమును అప్పగించి పాపము చేసితినని చెప్పెను." మత్తయి 27 : 4. అందుచేత అపరాధిని దేవుని యొద్దకుతెచ్చి, అతనికి దేవునితో సరియైన స్థానము కల్పించుటకు ఒక నిరపరాధి అపరాధి కొరకుబాధ పడెను.

ఎంత స్థిరుడైనను ప్రతివాడును కేవలము వట్టి ఊపిరివలె ఉన్నాడు" కీర్త 39 : 5. ఇది దేవుని వాక్యము నుండి చెప్పబడినమాట. ఈ సత్యాన్ని కాదనుటకు ఆధారములేదు. మనకొరకు మనము చేసుకొనే మంచి ప్రతిదీ నిరుపయోగము. దేవుడు మనలనుండి కోరే దేమన ఆయన కొరకైన మన అవసరత, రక్షించుటకైన ఆయన శక్తిని గుర్తించుటయే."

ఆరోగ్యముగా ఉన్న ప్రజలకు వైద్యుడక్కరలేదు. అది మన స్వనీతిపై ఆధారపడిఉంది. ఆత్మల రక్షణార్థమై రక్షకుడు అవసరములేదని వారు తలంచుదురు కాని దేవుడుచెప్పుమాట ఏమనగా. "మా నీతి క్రియలన్నియు మురికి గుడ్డవలె నాయెను." యెష 64 : 6. దేవుని యెదుట నిలువబడుటకు రోతయైన మురికి గుడ్డల కంటె నీతి యిది కొంచెము బాగుగానే యున్నది. అట్టి ఖచ్చితమయిన నీతి క్రీస్తు నందు మాత్రమే పొందగలము. "అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తు యేసు నందున్నారు. అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను అని వ్రాయబడి యున్నది నెరవేరునట్లు దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానము, నీతియు, పరి శుద్ధతయు, విమోచనము నాయెను" 1కొరి. 1 : 30-31. "ఎందుకనగా మనమాయన



యందు దేవుని నీతి యగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము (ఆయన యందు నమ్మిక యుంచినవారి) కోసము పాపముగా చేయబడెను." 2 కొరింధి 5 : 21. ఒకప్పుడు మన పాపములు దేవునికినీ మనకును మధ్య ఉండెను. కాని యేసుక్రీస్తు వాటి కొరకైన దండన ఆయన స్వశరీరమందు పొంది మన పాపముల కొరకై దేవుని సంతృప్తి పరచుచున్నాడు. ఆయన చేయుపనులను బట్టి నిత్యము జీవించుచున్నాడు. ఆయన ద్వారా దేవునియొద్దకు వచ్చువారి నందరినీ పూర్తిగా రక్షించగల సమర్థుడు. హెబ్రీ 7 : 25.

"యేసుక్రీస్తు నమ్మకమైనసాక్షి" ప్రక. 1 : 15. మరియు ఆయన యొద్దకువచ్చు ఎవరినైననూ ఎంతమాత్రము త్రోసివేయనని వాగ్దానముచేసెను. యోహా 6 : 37. నీపాపజీవితముకై పశ్చాత్తాపపడుట, దేవుని క్షమించమని అడుగుట మరియూ ఆయన ప్రశస్తమయిన రక్తములో కడుగబడుట, లోకమును, దానివలన వచ్చు ఆనందమును వెనుకకు నెట్టుచే ఆయన యొద్దకు వచ్చుట అను మాటకు అర్థము. నీ జీవితమును ఆయనకు పూర్ణముగా లొంగిపోజేసి ఆయనకొరకై జీవించవలెను. ప్రభువు నీవు అంగీకరించి ఆయన క్షమాపణను నమ్మినచో నీకు ఆయన శాంతిని, ఆనందమునిచ్చి ఈలోక వస్తువుల కొరకైన ఆకలి లేకుండా చేయును.

దేవుని యొద్దకు వాసవానికి ఒకే ఒక మార్గము కలదు. చదువరీ! "నేనే మార్గమును" అని ప్రభువైన యేసుక్రీస్తు చెప్పినమాట నీవు విని యుండవచ్చును. ఇప్పుడే మోకరించి ఆయనతో మాట్లాడి నీజీవితముగూర్చి ఆయనకు చెప్పుము. నీవు నీపాపములను క్షమించి, కృపజూపి, ఆయన పవిత్ర రక్తములో కడిగి, ఆయన బిడ్డగా చేసుకొని నిత్యజీవమును ప్రసాదించమని దేవుని అడుగుము. అలాగుచేయుదునని ఆయన వాగ్దానము చేసియున్నాడు కాబట్టి ఆయనను నమ్మి నీ ప్రార్థన వినియున్నా డనియు, దానికి ప్రతిఫలము యిచ్చి యున్నాడనియు ధృఢనమ్మికతో లేచి ఆయనను నమ్ముము. అప్పుడు ముందుకు సాగిపోవుచు పాపమిక చేయకుము. బలహీనతగా యున్నానని నీవు గ్రహించినట్లయిన ప్రభువైన యేసుక్రీస్తును, నిన్ను బలపరచి, పాప ముపై విజయము అనుగ్రహించమని అడుగుము. ధృఢనిశ్చయము కలిగి ఇక లోక ములోని ఆకర్షణములకు వీడ్కోలు చెప్పుము. అప్పుడు లోకము నీకు యివ్వలేనటు వంటి నెమ్మది, ఆనందము నీ కాయన అనుగ్రహించి నిత్యజీవములోనికి, నిత్యానందము లోనికి నడిపించును. మార్గము, సత్యము, జీవమునైయున్న ఆదేవునివైపు యిప్పుడే తిరుగుము.

## మోసపుచ్చువాడు (THE DECEIVER)

ఆదాము అవ్వలకు సత్యానికి బదులు అసత్యముచెప్పి అపవాది వారిని

మోసపుచ్చెను. వారికి ఆనందానికి బదులుగ విచారమును జీవమునకు బదులుగా మరణమును యిచ్చెను.

## కృత్రిమ నీతి (FALSE RIGHTEOUSNESS)

అపవాది మనకు అసత్యమయిన నీతిని ఇచ్చును యేసుక్రీస్తును నమ్ముట వలన వచ్చే నీతినికాక మనకు మురికి గుడ్డల నీతినిచ్చును. గొఱ్ఱెపిల్లయొక్క రక్తములో కడుగబడిన తెల్లని నారవస్త్రములయిన యేసుక్రీస్తు నీతికి మనలను సుదూరముగ నుంచును. ఎందుచేతనంటే ఇవి యేసుక్రీస్తునందలి నిజపశ్చాత్తాపము, విశ్వాసము ద్వారానే కలుగును.

## కృత్రిమ శాంతి (FALSE PEACE)

మనమందరము దేవుని పిల్లలమనియు, పరలోకము మనదేననిచెప్పి మనకు అపవాది కృత్రిమ శాంతినిచ్చును. అందుచేతనే యేసుప్రభువు పరిశయ్యులతో ఈలాగు చెప్పెను. “మీరు మీ తండ్రి యగు అపవాది సంబంధులు, మీ తండ్రి దురాశలు నెరవేర్ప గోరుచున్నారు ఆదినుండి వాడు నరహంతకుడై యుండి సత్యమందు నిలబడిన వాడుకాడు.” వాని యందు సత్యమేలేదు. వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము ననుసరించియే మాటలాడును. వాడు అబద్ధికుడును, అబద్ధమునకు జనకుడునై యున్నాడు యోహా 8 : 44, అపోస్తలుడైన యోహాను ఈలాగు వ్రాయుచున్నాడు.

“అపవాది మొదటినుండి పాపము చేయుచున్నాడు గనుక పాపముచేయువాడు అపవాదిసంబంధి; అపవాదియొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను. దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము (వాక్యము) నిలుచును. గనుక వాడు పాపముచేయడు. వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు. దీనిని బట్టి దేవుని పిల్లలెవరో తేటపడును. నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులుకారు” 1యోహా 3:8-10.

తిరిగి జన్మించుటద్వారా దేవుని పిల్లలగుదుము. “తన్ను ఎందరంగీకరించిరో వారందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టినవారే గాని రక్తము వలననైనగాని శరీరేచ్ఛల వలననైనను, మానుషేచ్ఛల వలననైనను పుట్టినవారుకారు. “ఒకడు క్రొత్తగా జన్మించితేనేగాని దేవుని రాజ్యమును చూడలేడు. శరీరమూలముగా



జన్మించినది శరీరమును, ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది.” 1 యోహా 3 : 1-8. నరకము, దేవుడు, తీర్పు, పునరుద్ధానము యివన్నియు లేవని అపవాది బోధించును. యేసుక్రీస్తు పాపములను భరించువానిగాను మన పాపములను క్షమించువానిగాను పరిశుద్ధాత్మ మనకు చూపించును.

## కృత్రిమ ఆనందము (FALSE JOY)

అపవాది కృత్రిమ ఆనందము కలుగజేయ ప్రయత్నించును. మనశరీరము కొరకైన ఆశ అది పుట్టించును. ఏవిధము చేతనైనను ఇది మన ఆత్మీయ కాంక్షను తీర్చలేవు. మన ఆత్మీయ దాహమును “బీరు” అను మద్యము తీర్చలేదు. లేక పురుషులుగాని, స్త్రీలుగాని ఆత్మీయదాహమును తీర్చలేరు. యాకోబు బావి యొద్ద యేసు సమరయస్త్రీతో చెప్పినదేమనగా “నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి. ఇప్పుడు ఉన్నవాడు నీ పెనిమిటికాడు.” ఆశ తీర్చుకొనదగిన నీటిని ఆయన ఆమెకు ఇచ్చెను. యేసే జీవపుఊట ఆయన ఇచ్చు నీటిని మనము త్రాగిన ఎడల నిత్యజీవమునకు నడుపుట కది మనలో ఊరెడి నీటిబుగ్గగా ఉండును. నిత్యనరకములో పడవేయు ఆఆనందము కృత్రిమ ఆనందము కల్పించు అపవాదిద్వారానే, మోసపోకుడి.

## కృత్రిమ వెలుతురు : (FALSE LIGHT)




కృత్రిమమైన వెలుగులో అపవాది కన్పించును. వాడువెలుగుదూతగా కన్పించవలెనని ఆశపడుచున్నాడు. త్రోసివేయబడకమునుపువాడు సుందరమైన దేవదూత; కాని ఇప్పుడు అలాగునలేడు. మనలను ఆకర్షించి పట్టుకొనుటకు పాపమును ఆకర్షణీయముగాను, సుందరమైనదిగాను అగుపరచును. కాని ఈ వెలుతురు కృత్రిమమైన వెలుతురుగా నుండి రాత్రి మాత్రమే ప్రకాశించును. నీతి సూర్యుడైన యేసు ఉదయించగానే అపవాదియొక్క వెలుతురు నశించు. దేవునియొక్క వెలుగులో అపవాదియొక్క మహిమ అని పిలువబడుచున్నది. ఎంత వికృతముగా కనిపించునో మనము గమనించగలము.

## కృత్రిమ మార్గము (FALSE WAY)

తప్పుడు మార్గములో నడిపించుటకు అపవాది ప్రయత్నించుచుండును. పరలోకమునకు చేర్చు మార్గము ఒకే ఒకటి కలదు. "నేనే మార్గమును, సత్యమును, జీవమును" అని యేసు చెప్పెను. పైన చెప్పిన మార్గము కంటె విశాలమైన మార్గమును, అనేకులు పయనించుచున్న మార్గమును వాడు బోధించి అంతము లేని ఆ మార్గములో నడిపించి నరకములో పడత్రోయును. "ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము గలదు. అయితే తుదకు అది మరణమునకు త్రోవ తీయును. మూఢుని మార్గము వాని దృష్టికి సరియైనది. నీతి మార్గమునందు జీవము కలదు గాని త్రోవలో మరణమే లేదు. సామె. 14 : 12; 12 : 15, 28.

## కృత్రిమ ఐశ్వర్యము (FALSE RICHES)

అపవాది ఇచ్చు ఐశ్వర్యము కృత్రిమముగా నుండును, దాని ద్వారా ధనికుడు మోసపడి మరణించును. నరకమును సంపాదించుకొనును. యూదా కూడా అట్టివాడే. 30 వెండి నాణెములకొరకై అంధుడైనాడు. యేసును వదలివేయుట ద్వారా నిత్య జీవమును, నిత్య శాంతిని, నిత్యానందమును, నిత్య ఐశ్వర్యమును పోగొట్టుకొనెను. అపవాది రొట్టెకు బదులు రాతిని, గుడ్డుకు బదులు తేలును, చేపకు బదులు పామును ఇచ్చును. యేసుక్రీస్తునందు వాడబారనటువంటి ధనము మనకున్నది. ఇందును గూర్చి చాల విషయములు చెప్పబడినవి. కాని మన కొరకు తన ప్రాణము పెట్టిన నిజమైన గొఱ్ఱెల కాపరిని వెంబడించుటకు ఈ హెచ్చరికలు చాలు. వాస్తవికమైన వెలుగైన యేసును వెంబడించుము. నిజమైన ఆత్మ (పరిశుద్ధాత్మ) ను పొంది నిజ ద్రాక్ష తీగవలె నుండుము. అపవాది బోధకులు కాక సత్య ప్రవక్తయైన యేసు బోధలు వినుము. నిజ దేవుని ఆరాధించుటకు మీ విగ్రహములు (కృత్రిమ దేవుళ్లు, నుండి తిరుగుము. నిజారాధికుడవై దేవుని ఆత్మతోను, సత్యముతోను ఆరాధింపుము. యేసే నిజమైన ఆహారమై యుండి నిత్య జీవమును ఇచ్చును. మోసపోకుడి. దేవుడు వెక్కిరింపబడడు. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఇక ఎంతమాత్రము అపవాది నిన్ను మోసగించకుండా చూసికొని మార్గము, సత్యము, జీవమై యున్న యేసును వెంబడించుము.



ఈ పత్రిక చదువుట ద్వారా మీరు రక్షింపబడినను, స్వస్థపడినను లేక ఆత్మీయంగా ఆశీర్వదింపబడినచో మాకు తెలియజేయండి. మీ రక్షణ కొరకై దేవునికి కృతజ్ఞత చెల్లించి మీకొరకు ప్రార్థించెదము.

ఇతర మంచి సాహిత్యము ద్వారా మీకు సహాయము చేయగలము. సండే స్కూలు, ఉపాధ్యాయుల కొరకు ఆంగ్లములో మావద్ద మంచి సండేస్కూలు పుస్తకములు కలవు. దయచేసి మాకు తెల్పండి.

ఆత్మను రక్షించే సందేశములలో యున్న ప్రఖ్యాతమయిన మానవ హృదయము అనే పుస్తకము 200 భాషలలో దొరకును. అందున్న పటములను చూసినంత మాత్రముననే చాలమంది రక్షణను కనుగొనిరి.

పాపము గూర్చియు, రక్షణను గూర్చియు బలముగా మాట్లాడు "పాము" అను పుస్తకము 30 భాషలలో దొరకును.

మీ సహాయమును మేము అభినందించెదము. 200 భాషలలో ఉన్న సువార్త సాహిత్యము, చిన్న పుస్తకములు మరియు ఉచిత సువార్త పత్రికల కొరకు ఈదిగువ చిరునామాకు వ్రాయండి.

---

Kindly write to us if you are able to assist us with further translations of our free Gospel literature, informing us of the language into which you could translate this Gospel literature. Your assistance would be appreciated.

If you have found salvation in Christ, or have been otherwise blessed through our Gospel literature, please let us know. We would like to thank God with you, and remember you further in our prayers.

For **free** Gospel literature, books and tracts in over 540 languages, write to:

EMAIL: info@angp.co.za

**ALL NATIONS GOSPEL PUBLISHERS**

**P.O. Box 2191, PRETORIA, 0001, R.S.A.**

(A Gospel Literature Mission financed by donations)

(Reg. No. 1961/001798/08)